
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 87 | ఆదివారం 28 జూన్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా పోలియో చుక్కల క్రతువు

### భారత్‌లో పోలియో లేకపోయినా.. ఇంకా జాగ్రత్తలు తప్పనిసరి

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ సురేష్ కుమార్



**అంకుశం ప్రతినిధితిరుపతి, జూన్ 28**

దేశ వ్యాప్తంగా పోలియో వ్యాధిని సమూలంగా నివారించే దిశగా 0–5 సం.ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఆర్ గోవిందరావు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, తిరుపతి మున్సిపల్ కమిషనర్ శారదా దేవి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆర్ సదాశివ, డి ఎం అండ్ హెచ్ వో బాలకృష్ణ నాయక్, ఆర్డిఓ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు. ఆదివారం పల్స్ పోలియో

- మిగతా2లో

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేద్దాం

### రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

### రాప్తాడు పి.హెచ్.సీలో పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే




**అంకుశం న్యూస్ అనంతపురం జూన్ 28** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అక్కడికి వచ్చిన చిన్నారులు, తల్లిదండ్రులను ఆప్యాయంగా పలుకరించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఉదయాన్నే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన వారందర్నీ అభినందించారు. అనంతరం ఆమె స్వయంగా పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించే బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత సూచించారు. అక్కడక్కడ కొందరు దీని పట్ల నిర్లక్ష్యం వహించడం వలన ఇంకా 100శాతం పోలియో నిర్మూలన సాధ్యం కాలేదన్నారు. అయితే ఆ లక్ష్యానికి దగ్గరగా ఉన్నామని.. నిండైన జీవితానికి రెండు చుక్కలు వేయించాలన్నారు. ఆదివారం రోజు పోలియో చుక్కలు వేయించుకోని వారికి సోమ, మంగళ వారాల్లో కూడా ఆశా వర్కర్లు, అంగన్వాడీ కేంద్రాల్లో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరూ ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు..

## ఆంధ్రప్రదేశ్‌లో పోలియో రహిత సమాజమే లక్ష్యం



# జూలై ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు... రూ. 2711.79 కోట్లు విడుదల

**అంకుశం ప్రతినిధిఅమరావతి, జూన్ 28**

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెలలో 62,19,648 మంది పింఛన్‌దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,711.79 కోట్లను విడుదల చేసినట్టు రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై 1వ తేదీ ఉదయం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పెన్షన్లు పంపిణీ చేస్తామని... కొత్తగా మంజూరైన 7,792 మంది వితంతు లబ్ధిదారులకు (రాజూశీబంవ్రావఅంఱశీఅం) జూలై 1న పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రూ. 3.12 కోట్లను విడుదల చేసినట్లు కూడా మంత్రి తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు పెన్షన్ల కోసం ఈ నెల విడుదల చేసిన నిధులతో కలుపుకుని రూ. 68,598.44 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని... నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నిధులను ప్రతి నెలా 1వ తేదీనే లబ్ధిదారులకు అందిస్తోందని మంత్రి కొండపల్లి తెలిపారు.




# వైసిపి నేతలపై దాడులు, కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదు

### అమరావతి రాజధానిపై గందరగోళం తగదు

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ



**అంకుశం ప్రతినిధి అమరావతి జూన్ 28**

అమరావతి రాజధాని ప్రాంతాన్ని సందర్శించేందుకు వెళ్లిన వైఎస్ఆర్సిపి నాయకులు పైన దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసుల సమక్షంలోనే వారి పైన దాడి చేయడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. సిఆర్డిఏ ప్రాంతంలోని రైతులతో, ప్రజలతో మాట్లాడేందుకు ఒక రాజకీయ పార్టీ వారికి ప్రభుత్వం సహకరించాలేగాని, అడ్డుకోవడం సరైంది కాదు. పైగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి ప్రాంతానికి వైయస్సార్సీపీ నేతలు ఎందుకు వెళ్లారని ప్రశ్నించడం తగదు. పోలీసుల సమక్షంలోని వైసీపీ నేతలపై దాడి జరిగినప్పటికీ, తిరిగి వైసిపి వారిపైనే ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయడం సమంజసం కాదు. ఏ రాజకీయ పార్టీకయినా, ప్రజా సంఘానికైనా ఎక్కడైనా తిరిగే హక్కు ఉంది. ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులపై దాడులు విచారకరం. వైఎస్ఆర్సిపి నేతలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నాం. అలాగే తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యేని గత రెండు ఏళ్లుగా నుండి తాడిపత్రిలో తిరగనివ్వకుండా

- మిగతా2లో

# కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో దివ్య మంగళ దర్శనం

### భక్తుల కోర్కెలు తీర్చే కల్పవృక్ష స్వరూపుడిగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి

**అంకుశం న్యూస్ తిరుపతి జూన్ 28**

అప్పలాయగుంటలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారు రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై విచ్చేసి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో గోవింద నామస్మరణల మధ్య స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు. అనంతరం ఉదయం 9.30 నుండి 11 గంటల వరకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 4 నుండి 4.30 గంటల వరకు కళ్యాణ మండపానికి శ్రీవారు వేంచేపు చేయగా, 4.30 నుండి 6.30 గంటల వరకు ఆర్జిత కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుంది. ఈ మహోత్సవాన్ని అధిక సంఖ్యలో భక్తులు వీక్షించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. అదే రోజు రాత్రి 7 గంటలకు సర్వభూపాల వాహనంపై స్వామివారు భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ వాహనసేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.



# నా పిలుపుతో బంగారం కొనుగోళ్లు తగ్గించారు

పశ్చిమాసియా సంక్షోభాన్ని కలిసికట్టుగా ఎదుర్కొంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఉద్రిక్త పరిస్థితుల సమయంలో తాను చేసిన పలు సూచనలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పేర్కొన్నారు. తన పిలుపులను కేవలం మద్దతు ఇవ్వడమే కాకుండా, వాటిని ఆచరణలో పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తాను ప్రజలను బంగారం కొనుగోళ్లు తగ్గించాలని, ఇంధన వినియోగాన్ని నియంత్రించాలని చేసిన విజ్ఞప్తులకు దేశ ప్రజలు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఆదివారం ప్రసారమైన 135వ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్ సాధించిన పలు కీలక విజయాలను ప్రస్తావించారు. 'ప్రజలు తమ రోజువారీ జీవితంలో చేసిన చిన్న మార్పులే పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. బంగారం కొనుగోళ్లు తగ్గించాలన్న నా పిలుపును ప్రజలు అనుసరించారు. అనేక కుటుంబాలు ఈసారి పెళ్లిళ్ల కోసం కొత్త బంగారం కొనుగోలు చేయకూడదని నిర్ణయించుకున్నాయి. అవసరం అయితే పాత బంగారాన్ని రీసైకిల్ చేసి కొత్త ఆభరణాలు తయారు చేసుకుంటున్నారు. ఇది బాధ్యతాయుతమైన ఆర్థిక నిర్ణయం. అలాగే ప్రజలు ఈ సమయంలో విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. దేశీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. కార్‌పూలింగ్, ఇంధన పొదుపు, విదేశీ ప్రయాణాల తగ్గింపు వంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థకు, పర్యావరణానికి మేలు చేస్తున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇచ్చిన సూచనలకు ప్రజలు సహకరించడం దేశ ఐక్యతకు నిదర్శనం. ప్రజల భాగస్వామ్యంతోనే దేశం ఇలాంటి సంక్షోభ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలదు' అని ప్రధాని మోదీ అన్నారు.



**దేశ భద్రత, స్వయం సమృద్ధిపై ప్రధాని మోదీ ప్రశంసలు**

దేశ భద్రత స్వయం సమృద్ధి దిశగా భారత్? వేగంగా ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. 2026 తొలి ఆరు నెలలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో, ఈ కాలంలో భారత్ అనేక రంగాల్లో గొప్ప విజయాలు సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా రక్షణ రంగంలో వచ్చిన పురోగతి దేశ ప్రజలందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ ఉత్పత్తులు, ఆధునిక సాంకేతికత, బలమైన రక్షణ వ్యవస్థలతో భారత్ త్వరితగతిన ఆత్మనిర్భరత వైపు దూసుకుపోతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలో తయారైన సైనిక సాంకేతికత, స్వదేశీ ఉత్పత్తుల పెరుగుదలతో భారత్ మరింత శక్తివంతంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. విమానయాన రంగంలోనూ భారత్ కీలక విజయాన్ని సాధించిందని తెలిపారు. స్వదేశీ సి-295 సైనిక రవాణా విమానం తొలి విజయవంతమైన ప్రయాణం పూర్తి చేసిందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా దేశంలోనే 40 విమానాలు తయారవుతున్నాయని, ఇది ఎంఎస్ఎంఈలు, ఏరోస్పేస్ రంగాలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఆయన వివరించారు. అలాగే ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యం మరింత బలపడుతోందని చెప్పారు. ఇక ఇటీవల జరిగి అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా 2,500కు పైగా ప్రదేశాల్లో వివిధ యోగా కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. వీటిలో కోట్లాది మంది ప్రజలు పాల్గొన్నారని చెప్పారు. అహ్మదాబాద్‌లో నిర్వహించిన 'ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్' గురించి కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగిందని, ఇందులో భారత్ మొత్తం 114 పతకాలను (102 స్వర్ణ పతకాలతో సహా) గెలుచుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పట్టికలో భారత్ అగ్రస్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు.

**నలంద విశ్వవిద్యాలయంపై ప్రశంసలు**

నలంద విశ్వవిద్యాలయం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రశంసించారు. భారతదేశ ప్రాచీన జ్ఞాన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన నలంద విశ్వవిద్యాలయం, ఆధునిక విద్యా వ్యవస్థతో పాటు పురాతన భారతీయ విలువలను సమన్వయం చేస్తూ కొత్త తరానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. రెండేళ్ల క్రితం నలంద విశ్వవిద్యాలయం నూతన ప్రాంగణాన్ని ప్రారంభించే అవకాశం తనకు లభించిందని గుర్తుచేసుకున్న ప్రధాని, ఈ సంస్థ భారతీయ ప్రాచీన 'శాస్త్రార్థ' సంప్రదాయాన్ని తిరిగి తీసుకొచ్చిందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం సాంకేతిక విప్లవం దిశగా వేగంగా పయనిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. రోజూ కొత్త పరిశోధనలు, ఏఐ ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. అయితే కొత్త సాంకేతికతను స్వీకరిస్తూనే మానవ సృజనాత్మకతను ఎలా కాపాడుకోవాలి? ఆధునికతతో ముందుకు సాగుతూనే మన మూలాలతో ఎలా అనుసంధానమై ఉండాలి? అనే ప్రశ్నలు ఈ కాలంలో అత్యంత ముఖ్యమైనవని ఆయన అన్నారు. దేశంలోని ఇతర ఉన్నత విద్యా సంస్థలు కూడా నాలందా విశ్వవిద్యాలయం తరహాలో ఇలాంటి కార్యక్రమాలను అమలు చేయాలని ప్రధాని సూచించారు.

# కేంద్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం!

త్వరలో కేంద్ర కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందే మంత్రివర్గంలో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు తెలిపాయి. ఈనెల 23న ప్రధాని నరేంద్రమోదీ, 25న హోం మంత్రి అమిత్ షా, రాష్ట్రపతి ద్రౌపదిముర్ముతో సమావేశం కావడంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై ఊహాగానాలు జోరందుకున్నాయి. అవి మర్యాదపూర్వక భేటీలు అని చెబుతున్నప్పటికీ మంత్రివర్గ మార్పులపై చర్చ జరిగినట్లు భావిస్తున్నారు. సాధారణంగా జులై మూడోవారంలో పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమవుతాయి. దీంతో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ కూడా జులైలో జరిగే అవకాశం ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ బిజీ షెడ్యూల్ ఆధారంగా కేబినెట్ విస్తరణ తేదీని ఖరారు చేయనున్నారు.



**యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం**

బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ నేతృత్వంలో కొత్త టీమ్‌ను ప్రకటించే సమయంలోనే కేంద్ర మంత్రివర్గంలోనూ మార్పులు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. యువ నేతలకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. కొందరు మంత్రులకు పార్టీ బాధ్యతలు అప్పగించటంతోపాటు అలాగే పార్టీ బాధ్యతలు చూస్తున్న కొందరిని మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయని సమాచారం. గతవారం కొందరు కేంద్ర సహాయమంత్రులతో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు జరిపారు. ఇప్పటికే ఇద్దరు కేంద్రమంత్రులు పంకజ్ చౌదరి, హర్ష్ మల్హోత్రాకు ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.

**వారు కేంద్ర మంత్రి పదవుల నుంచి తప్పుకునే అవకాశం**

ఇక, బీజేపీలో 'ఒక వ్యక్తికి ఒకే పదవి' నిబంధన ఉన్నందున వారు కేంద్ర మంత్రి పదవుల నుంచి తప్పుకునే అవకాశం ఉంది. కేంద్ర మంత్రులు జార్జ్ కురియన్, రవ్‌నీత్ సింగ్ బిట్టులను బీజేపీ రాజ్యసభకు తిరిగి నామినేట్ చేయలేదు. వారి పదవీకాలం జూన్ 21తో ముగిసింది. జార్జ్ కురియన్ ఇప్పటికే తన పదవికి రాజీనామా చేయగా, బిట్టు కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది జరిగే పంజాబ్ ఎన్నికలపై దృష్టి సారించాలని ఆయనకు సూచించనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున ఆ రాష్ట్రాలకు మోదీ కేబినెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం కల్పించే అవకాశం ఉంది.

**బంగాల్‌లో ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం!**

బంగాల్‌లో బీజేపీ ఘనవిజయం సాధించినందున అక్కడి ఎంపీలకు మంత్రివర్గంలో అవకాశం దక్కవచ్చని తెలుస్తోంది. అలాగే తృణమూల్ కాంగ్రెస్, శివసేన-యూబీటీ రెబల్ ఎంపీలకు కూడా స్థానం కల్పించవచ్చని సమాచారం. షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన యూబీటీ రెబల్ ఎంపీల్లో ఒకరికి క్యాబినెట్ హోదా దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ ఎంపీల్లో ఒకరిద్దరికి కూడా కేబినెట్ చోటు దక్కే సూచనలున్నాయి. అయితే, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వారిపై అనర్హత వేటువేయాలని ఆయా పార్టీలు కోరుతున్నందున లోక్‌సభ స్పీకర్ తీసుకునే నిర్ణయంపై వారి మంత్రి పదవులు ఆధారపడి ఉంటాయి. అలాగే కొందరు మంత్రుల శాఖలు మారే అవకాశం ఉందని తెలుస్తోంది. 'నీట్' పేపర్ లీక్, జదీూజు డిజిటల్ మార్కింగ్ విధానంలో అక్రమాల ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఆయనను పూర్తిగా కేబినెట్ నుంచి తప్పిస్తారా లేక వేరే శాఖకు మారుస్తారా అనేది కొన్నిరోజుల్లో తేలే అవకాశముంది. కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, దీ.నా.వర్మ పదవీకాలం నవంబర్‌లో ముగియనుండగా వారి విషయంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. కొన్ని నెలల్లో కర్ణాటక, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ గవర్నర్లు థావర్ చంద్ గెహ్లాట్, మంగుభాయ్ పటేల్, లెఫ్టినెంట్ జనరల్ గురుమీత్ సింగ్ పదవీకాలం ముగియనుంది. దీంతో మంత్రివర్గం నుంచి తప్పుకోనున్న కొందరిని గవర్నర్లుగా నియమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇతరులపై నిందలు వేయడానికి బదులుగా ఆత్మపరిశీలన చేసుకోవాలి

పాకిస్థాన్‌లోని కరాచీలో జరిగిన ఉగ్రదాడి వెనుక భారత్ హస్తం ఉందంటూ పాకిస్థాన్ చేసిన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ఇతర దేశాలపై వేలెత్తి చూపే బదులు, పాకిస్థాన్ తన భూభాగంలో పెరిగిపోతున్న ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మీడియా ప్రశ్నలకు స్పందించిన రణధీర్ జైస్వాల్, కరాచీ ఘటనకు సంబంధించి భారత్‌పై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. వాటిని భారత్ పూర్తిగా తిరస్కరిస్తోందని స్పష్టం చేశారు. ఇతరులపై నిందలు వేయడం కంటే పాకిస్థాన్ తనలో తాను ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. తమ భూభాగంలో ఉన్న ఉగ్రవాద స్థావరాలను నిర్మూలించేందుకు విశ్వసనీయ చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంలో భాగంగా ఉపయోగించే ధోరణిని విడనాడాలని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, శనివారం రాత్రి కరాచీలోని సింధ్ రేంజర్స్ భిట్టాయ్ వింగ్ ప్రధాన కార్యాలయంపై భారీ ఉగ్రదాడి జరిగింది. రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో ఆయుధాలతో వచ్చిన ఉగ్రవాదులు వాహనాన్ని ప్రధాన గేటుకు ఢీకొట్టి బలవంతంగా లోపలికి ప్రవేశించారు. అనంతరం గ్రెనేడ్లు విసురుతూ కాల్పులకు తెగబడ్డారు. దీంతో అక్కడ ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉగ్రవాదుల దాడికి రేంజర్స్ సిబ్బంది వెంటనే ప్రతిదాడి ప్రారంభించారు. అనంతరం స్పెషల్ సెక్యూరిటీ యూనిట్ (ఎస్ఎస్‌యూ), యాంటీ టెర్రరిస్ట్ ఫోర్స్ (ఏటీఎఫ్)



కమాండోలు రంగంలోకి దిగడంతో సుమారు 90 నిమిషాల పాటు ఎదురుకాల్పులు కొనసాగాయి. ఈ ఆపరేషన్‌లో ఆరుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మరో గాయపడిన ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. అయితే ఈ దాడిలో సింధ్ రేంజర్స్‌కు చెందిన నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఘటన అనంతరం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. కాల్పుల సమయంలో సమీప ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. ప్రజలను ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడికి నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)కి చెందిన జమాత్-ఉల్-అహ్రార్ అనే ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించినట్లు ప్రకటించింది. ఈ సంస్థ ప్రధానంగా పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ భద్రతా బలగాలు, ప్రభుత్వ సంస్థలు, పౌరులపై దాడులకు పాల్పడుతోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, దుండగులు వాహనంతో గేటును ఢీకొట్టి లోపలికి ప్రవేశించి గ్రెనేడ్లు విసిరినట్లు అధికారులు తెలిపారు. ఆ వెంటనే రేంజర్స్ సిబ్బంది అప్రమత్తమై ఎదురుకాల్పులు జరిపారని సింధ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ జావేద్ ఆలమ్ ఒఢో వెల్లడించారు. ఘటన ప్రారంభంలో భారీ పేలుడు సంభవించినప్పటికీ, అది ఎలా జరిగిందన్న దానిపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఘటనపై సింధ్ ముఖ్యమంత్రి మురాద్ అలీ షా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. దాడిపై సమగ్ర నివేదిక సమర్పించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. రెస్క్యూ 1122 బృందాలు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఇది కరాచీలో గత అక్టోబర్ 2024 తర్వాత జరిగిన తొలి పెద్ద ఉగ్రదాడిగా అధికారులు చెబుతున్నారు. అంతకుముందు కరాచీ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఇద్దరు చైనా ఇంజినీర్లు మరణించారు. ఆ దాడికి బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించింది. ఇక టీటీపీ తరఫున కరాచీలో చివరిసారిగా 2023 ఫిబ్రవరిలో కరాచీ పోలీస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఇటీవల పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ దాడి జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అఫ్గానిస్థాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం టీటీపీ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ తరచూ ఆరోపిస్తోంది. మరోవైపు టీటీపీ స్థావరాలపై అఫ్గాన్ భూభాగంలో పాకిస్థాన్ సైన్యం దాడులు కూడా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో కరాచీ దాడి అనంతరం భారతపై పాకిస్థాన్ ఆరోపణలు చేయగా, వాటిని భారత్ పూర్తిగా తోసిపుచ్చి, ఉగ్రవాద సమస్యను ముందుగా తమ దేశంలోనే పరిష్కరించుకోవాలని స్పష్టమైన సందేశం ఇచ్చింది.

## రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా పోలియో చుక్కల క్రతువు

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమంలో భాగంగా తిరుపతి లోని ఎం ఆర్ పల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, స్థానిక ఎం ఎల్ ఏ ఆరణి శ్రీనివాసులు లు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు 2 చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం ద్వారా భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా తయారు చేయగలమని పేర్కొన్నారు. ఇప్పటికే భారత దేశాన్ని పోలియో రహిత దేశంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకటించినప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా ఇంకా పోలియో ప్రభావం ఉండడం, ఇతర దేశాల నుండి మన దేశానికి ప్రజలు రాకపోకలు జరుపుతున్న నేపథ్యంలో పోలియో వైరస్ పట్ల మరి కొన్ని సంవత్సరాలు జాగ్రత్త వహించాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయవలసి ఉందని, ఈ నెల 28న రాష్ట్రం లో 29 వేల బూత్ లతో పాటు 1,144 మొబైల్ ట్రాన్సిట్ బూత్ ల ద్వారా పోలియో చుక్కలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు గానూ సుమారు 1.31 లక్షల మంది ఏ ఎన్ ఎం లు, అంగన్వాడీ కార్యకర్తలను వినియోగించడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని 0-5 సం.ల వయసు గల పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రతి సంవత్సరం రెండు సార్లు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 28వ తేదీ ఆదివారం పి హెచ్ సి లు, హెల్త్ కేర్ సెంటర్ లు, అంగన్వాడీ కేంద్రాలు, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ ల వద్ద పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 2,59,843 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయవలసి ఉందని తెలిపారు. మొదటిరోజు పోలియో చుక్కలు వేయలేని పిల్లలకు సోమ, మంగళవారాలలో ఇంటి వద్దకే వచ్చి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. పోలియో వ్యాధిని నిర్మూలించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు 2014 సం.లో డబ్ల్యూ హెచ్ ఓ ద్వారా భారత దేశానికి పోలియో ఫ్రీ సర్టిఫికెట్ లభించిందని తెలిపారు. అయినా భారత దేశానికి పక్కనే ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ తదితర దేశాలలో ఇంకా పోలియో ప్రభావం ఉన్నందున పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. 0-5 వయసు గల పిల్లలకు ప్రతిసారి పోలియో వ్యాక్సిన్ ఇవ్వొచ్చని, ఇది పూర్తిగా సురక్షితమన్నారు. పోలియో వ్యాక్సిన్ వేయించడం ద్వారా వైరస్ నుండి పూర్తి రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా 1973 ఫిక్స్ బూత్ లు, మరిన్ని మొబైల్ బూత్ లు ఏర్పాటు చేయడమైనదన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం లో సుమారు 8 వేల మంది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొనడంతో పాటు రెవెన్యూ, అంగన్వాడీ, పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రులు బాధ్యత అని తెలిపారు. పోలియో వ్యాక్సిన్ వేయడం ద్వారా శాశ్వతంగా పోలియోను నిర్మూలించగలమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని టీకాలు, పల్స్ పోలియో చుక్కలను అందించాలని తల్లిదండ్రులను కోరారు.

## ఆంధ్రప్రదేశ్ లో పోలియో రహిత సమాజమే లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అంకుశం ప్రతినిధివిజయవాడ, జూన్ 28:** రాష్ట్రంలో పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. విజయవాడలోని మధురానగర్ లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తో కలిసి చిన్నారులకు మంత్రి సవిత పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలియో నిర్మూలన బాధ్యత అందరిదీ అని అన్నారు. అయిదేళ్లలోపు తమ బిడ్డలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ప్రపంచంలోనే ఇండియాను అగ్రస్థానంలో నిలపాలని శ్రమిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా, భావితరాల ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు. రూ.6.50 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని అన్ని సచివాలయాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మొబైల్ పోలియో బూత్‌ల ద్వారా పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ అందించి, ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, పోలియో రహిత భారతదేశ నిర్మాణమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలియో నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించి, తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువచ్చామని తెలిపారు. అనంతరం పలువురు చిన్నారులకు మంత్రి సవిత పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ రమణ, డీఎం హెచ్ వో జె.ఇందుమతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రీతి అభిషా, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి బి. శరత్ బాబు, జిల్లా హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.నవీన్ కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధులు వై. పార్థ సారథి, కె. మధు, మధురా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నేతలపై దాడులు, కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదు

-మొదటిపేజీ తరువాయి

చేయడం దుర్మార్గం. ఒకరిని చూసి ఒకరు అధికారం ఉంది కదా అని కక్షపూరిత విధానాలు అవలంబించడం మంచిది కాదు. చంద్రబాబు నాయుడు రాజకీయాల్లో పగలు, ప్రతీకారాలకు తావివ్వకూడదని సూచిస్తున్నాం. అదేవిధంగా అమరావతి రాజధాని విషయంలో పదేపదే గందరగోళపరిచే అంశానికి ఇకనైనా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తెరదించాలి. గతంలో అమరావతిని రాజధానిగా ప్రకటించిన సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా జగన్మోహన్ రెడ్డి తన అంగీకారం తెలిపారు. అమరావతి రాజధాని కోసం 30 వేల ఎకరాలు అవసరం అవుతుందని చెప్పారు. ఆ తదుపరి అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు అంటూ వివాదానికి తెరలేపారు. ఇప్పుడు మరోసారి మావిగస్ అంటూ మరో గందరగోళం సృష్టించడం సరికాదు. మాజీ ముఖ్యమంత్రిగా, ఒక ప్రధాన రాజకీయ పార్టీ అధినేతగా, ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తి పదేపదే మాట మార్చటం మంచిది కాదు. అమరావతి రాజధానిగా అసెంబ్లీలో తీర్మానించారు. అన్ని రాజకీయ పార్టీలు ఆమోదించాయి. చివరికి పార్లమెంట్లో కూడా 40 రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానించిన తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి అమరావతిపై వివాదం సృష్టించాలనుకోవడం తగదు. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా హుందాగా వ్యవహరించాలి. అమరావతి రాజధాని విషయంలో ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని ఎత్తిచూపే హక్కు ప్రతిపక్ష పార్టీలుగా మాట్లాడే హక్కు మనందరిపై కచ్చితంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలు సేకరించి రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నాం. ప్రతిపక్ష పార్టీలను గౌరవించి ఇకనైనా ఈ అంశాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇకనైనా ముగింపు పలకాలని కోరుతున్నాం.

## సౌదీలో ఘోర ప్రమాదం..

సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. రస్ తనూరా ప్రాంతం

# గుణదల - నున్న రాకపోకలకు శాశ్వత పరిష్కారం

**- విజయవాడ ఎంపీ ఎంపీ కేశినేని చిన్ని**

**- రేపు శంకుస్థాపన చేయనున్న పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్**





**అంకుశం ప్రతినిధి విజయవాడ జూన్ 28:**విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఒకటో డివిజన్ కు అతి సమీపంలో ఉన్న గుణదల రైల్వే సెక్షన్ పరిధిలోని అత్యంత రద్దీగా ఉండే లెవెల్ క్రాసింగ్ గెట్ 316 స్థానంలో 98.68 కోట్ల వ్యయంతో అత్యాధునిక రోడ్డు ఓవర్ బ్రిడ్జికి సోమవారం అంకురార్పణ జరగనుంది.దశాబ్దాల కాలం నుంచి ఇబ్బందులు పడుతున్న ప్రయాణికుల కష్టాలకు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని ) శాశ్వత పరిష్కారం చూపించి వారి కష్టాలకు చెక్ పెట్టారు ఇప్పటికే పార్లమెంట్లో ఎన్నో అభివృద్ధి పనులు కు శ్రీకారం చుట్టిన శివనాథ్ తాజాగా మరొక మంచి కార్యక్రమానికి రేపు శంకుస్థాపన చేయనున్నారు ఈ నిర్మాణం పూర్తయితే మూడు దశాబ్దాల కాలంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పూర్తిస్థాయిలో నియంత్రించవచ్చు . ప్రతిరోజు ఈ లెవెల్ క్రాసింగ్ గేటు మీదగా దాదాపు 170 రైళ్లు రాకపోకలు జరుగుతుండగా 14 నుండి 16 గంటల పాటు గేటు మూసివేయాల్సిన పరిస్థితి. ఇక ఒక్కోసారి వాహనదారుల పరిస్థితి 10 నుంచి 15 నిమిషాల పాటు వేచి ఉండాల్సి వస్తే ఒక్కసారిగా గేటు తీసిన వెంటనే ట్రాఫిక్ సమస్యతో మరో పది పదిహేను నిమిషాలు ఇబ్బంది పడాల్సి వస్తోంది ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఈ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ సమస్యను 15 నిమిషాల నుండి 1నిమిషానికి తగ్గుతుంది .

2024 మరియు 25 సంవత్సరంలో అనుమతి లభించగా 2026 మార్చి 30న పనులకు ఆమోదం తెలిపారు 920 మీటర్ల పొడవుతో నిర్మించిన ఈ వంతెనలో 576 మీటర్ల వయాడక్ట్, 305 మీటర్ల రోడ్డు ఫార్మేషన్, 126 మీటర్ల లెవెల్ భాగం, 794 మీటర్ల స్లోప్ అప్రోచ్లు ఉండనున్నాయి. మొత్తం 18 స్పాన్లు ఏర్పాటు చేయనుండగా వంతెన పై 7.5 మీటర్ల ప్రధాన రహదారి రెండువైపులా 5.5 మీటర్ల సర్వీస్ రోడ్లు క్రాష్ బ్యారియర్లు డ్రైనేజీ వ్యవస్థతో కలిపి సుమారు 24 మీటర్ల వెడల్పు ఉండేలాగా ప్రణాళిక సిద్ధం చేశారు. రైల్వే ట్రాక్ పై దాదాపు పది మీటర్ల ఎత్తులో వంతెన నిర్మాణం జరగనుంది ఈ ప్రాజెక్టు కోసం అవసరమైతే భూమిలో 5.77 ఎకరాల ప్రభుత్వ భూమిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రక్రియ సైతం కొనసాగుతుంది ఈ ప్రాజెక్టు త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించుకున్నారు దాదాపు 18 నెలలోనే ఈ నిర్మాణం పూర్తి కానుంది. గుణదలమరియు నున్న మధ్య ఉన్న ప్రయాణ దూరాన్ని మరియు సమయాన్ని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే తగ్గిస్తుంది అదేవిధంగా రహదారి వినియోగదారులకు అలాగే రైల్వే కార్యకలాపాలకు సైతం పూర్తిస్థాయి భద్రతను కూడా మెరుగుపరుస్తుంది ఈ ఆర్ వో బి పూర్తయితే కనుక ఈ ప్రాంతం చుట్టుపక్కల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిని సైతం ప్రోత్సహిస్తుంది. ప్రతిరోజు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉండగా ఎన్నో సమయాల్లో గేటు కష్టాలు వారిని వెంటాడిన తరుణంలో గౌరవ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని అనేక పర్యాయాలు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారి తో మరియు రైల్వే అధికారులతో సమావేశమై పూర్తిస్థాయిగా సమస్యకు చెక్ పెట్టడంతో వేలాది మంది ప్రయాణికులకు ప్రయోజనం చేకూరనుంది అలాగే భవిష్యత్తులో పట్టణ మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది రేపు అత్యంత వైభవంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని చేతుల మీదుగా జరగనుంది.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం కావాలి

**- 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలి.**

**- జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్**

**అంకుశం న్యూస్అనంతపురం , జూన్ 28:** పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం కమలానగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొని కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. పిల్లలకు వేయించే ఈ రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా జీవితాం తం రక్షిస్తాయన్నారు. భారత ప్రభుత్వం మరియు రాష్ట్ర వైద్యారోగ్య శాఖలు ఐదు సంవత్సరాల లోపు పిల్ల లందరికీ ప్రాణాంతక వ్యాధి నుండి శాశ్వత రక్షణను అందించడానికి ప్రత్యేక పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పోలియోను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం నిర్వహణకు ముందస్తు చర్యలు తీసుకొని సిబ్బందికి వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 16 23 పోలింగ్ బూతులలో సుమారు 2, 83,430మంది పిల్లలకు ఈ పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రధాన కూడళ్లు బస్టాండ్లు ,రైల్వేస్టేషన్, స్థానిక ప్రాథమిక కేంద్రాలు అంగన్వాడీలు మరియు ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ, పట్టణ శివారు తదితర ప్రాంతాలలో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా పోలియో టీకాలు వేయడం జరుగుతున్నదన్నారు. దాదాపు 200 దేశాలలో పోలియో పూర్తిగా నిర్మూలించబడిందని అయితే ఒకటి లేదా రెండు దేశాల్లో ఇప్పటికీ ఈ వైరస్ ఉండడం వల్ల ప్రపంచం మొత్తం పోలియో రహితంగా మారే వరకు నిరంతర అప్రమత్తత, టీకాల పంపిణీ అవసరమని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలు అంగవైక ల్యాలకు గురికాకుండాకాపాడే



విధంగా పల్స్ పోలియో బాధ్యతగా కార్యక్రమాలలో పాల్గొని విజయంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న వారు విధి నిర్వహణలో భాగంగా వ్యాక్సినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలోడా .శ్రావణి , మున్సిపల్ ఎంహెచ్ఓ సునీత, ఏఎస్ఓ ప్రవీణ్ కుమార్ హెచ్ ఈ ఓనాగలక్ష్మి , పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి-మాజీ మున్సిపల్ చైర్మన్



**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 28:** పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అప్పుడే పుట్టిన బిడ్డ దగ్గర నుండి ఐదేళ్ల లోపు పిల్లలు అందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని మండపేట మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గ రాణి అన్నారు. ఆదివారం మండపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆమె పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమం లో గొల్లపుంత మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే. అపూర్వ, పెద్ద హరిజన పేట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియోని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 28:** అనపర్తి మండలం రామవరం PHC లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పల్స్ పోలియో" కార్యక్రమంలో పాల్గొని 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ,రామవరం ,కుతుకులూరు గ్రామాల కూటమి నాయకులుతో పాటు రామవరం, కుతుకులూరు సంబంధించిన వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో లాంటి ప్రమాదకరమైన వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించుకుందాం. ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



**అంకుశం న్యూస్ మడకసర జూన్ 28.:** చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. పోలియో లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ఈ పోలియో కార్యక్రమం కీలకమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితెలిపారు. మడకశిర పట్టణంలోని 7,17, తదితర వార్డులలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు, టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, బాలల హక్కుల మెంబర్ శ్రీనివాస్ మూర్తి చిన్నారులకుపల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఐదేళ్ల లోపు బాల బాలికలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ మంజువాణి. డాక్టర్ లు నరేష్.శృతి. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర. ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు. మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు. మాజీ కౌన్సిలర్లు ఉమా శంకర్.వెంకట లక్ష్మమ్మ.మేఘన రమేష్. విక్రమ్. మండల కన్వీనర్ నాగరాజు. కో క్లస్టర్ రవి బిజెపి నాయకుడు పురుషోత్తం. జనసేన నాయకుడు వెంకటేష్ గుప్తా.స్థానిక నాయకులు. కార్యకర్తలు. వైజాగ్ రమేష్. బుల్లెట్ శంకర.వైద్య ఆరోగ్య సిబ్బంది అనిత. ఆశ వర్కర్లు. తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి- మంత్రి సుభాష్



**అంకుశం న్యూస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జూన్ 28:** పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఈరోజు (జూన్ 28) రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించేందుకు విస్తృత ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 29,873 పోలియో కేంద్రాల్లో సుమారు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి చిన్నారి ఆరోగ్యం మనందరి బాధ్యత. పోలియోను పూర్తిగా నిర్మూలించాలంటే ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరం. తల్లిదండ్రులు స్వచ్ఛందంగా తమ పిల్లలను సమీప పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలని మంత్రి సుభాష్ కోరారు. మొదటి రోజు ఏదైనా కారణంతో పోలియో చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య శాఖ సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యవంతమైన భావితరాల కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.

## అనంతలో 29వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, కార్యక్రమం ఉండదు..

**- : జిల్లా ప్రజలు గమనించాలి**

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అంకుశం న్యూస్ అనంతపురం, జూన్ 28:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈనెల 29వ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉండదని జిల్లా ప్రజలందరూ గమనించాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు భారత రాష్ట్రపతి మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బుక్కరాయసముద్రం మండలంలోని కేంద్ర విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ) స్నాతకోత్సవంలో జూలై1న పాల్గొనేందుకు వస్తున్నందున, మరియు వివిఐపిల పర్యటన కోసం నియమించబడిన అధికారులందరితో ముందస్తు భద్రతా సమన్వయం చేస్తున్నందున, ఈనెల 29వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు ఎవరూ రాకూడదని తెలిపారు.

## మన్ కీ బాత్ కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి వీక్షిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**అంకుశం న్యూస్ తూర్పుగోదావరి జిల్లా జూన్ 28:** అనపర్తి నియోజకవర్గం అనపర్తి మండలం రామవరం గ్రామంలో తూర్పు గోదావరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లిడి సురేంద్రరెడ్డి ఇంటివద్ద టీవిలో "మన్ కీ బాత్" కార్యక్రమాన్ని బిజెపి నాయకులు, కార్యకర్తలుతో కలిసి విక్షిస్తున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో అనపర్తి మండలం బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## నగరంలో పరిస్థితులపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక చొరవ



**అంకుశం న్యూస్,అనంతపురం,జూన్: 28** :వీధిలైట్లు వెలగడం లేదని ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పిర్యాదు చేయగా, రాత్రివేళ బుల్లెట్ పై నగర వీధుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పర్యటన ప్రధాన వీధులను పరిశీలిస్తూ ముందుకు సాగిన ఎమ్మెల్యే ఎక్కడికక్కడ సమస్యలను గుర్తిస్తూ నోట్ చేసుకున్న ఎమ్మెల్యే టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, గుత్తి రోడ్డు, ఓల్డ్ టాన్ మీదుగా ఎమ్మెల్యే దగ్గుపాటి పర్యటన మొహర్రం సందర్భంగా ముస్లిం సోదరులు కలిసిన ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి సరదాగా టీ తాగుతూ గడిపిన ఎమ్మెల్యే మార్కెట్లోని హమాలీలతో మాట్లాడి వారి సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే దగ్గుపాటినగరంలోని సమస్యలను గుర్తించామన్న ఎమ్మెల్యే వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు ఇస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు.

## వార్తలు రాసేవారు - ప్రసారాలు చేసేవారు జర్నలిస్టులే



**అంకుశం న్యూస్, అనంతపురం, జూన్ 28:** సుప్రీం కోర్ట్ కీలక వ్యాఖ్యలు ఇకపై కావాలనే కక్ష్యతో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్టులపై అక్రమ కేసులు చెల్లనేరవు:సుప్రీం కోర్ట్ శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసులా లేక నిజ నిరూపణ కేసులా అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీసులపై వేట తప్పదు:సుప్రీం కోర్ట్.

## ఎస్.ఐ. ఆర్ ప్రక్రియను వేగవంతం చేయండి

**- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ ఐ సి నరసింహులు**



**అంకుశం న్యూస్,నల్లమాడ, జూన్:28:** నల్లమాడ మండల కేంద్రంలోని మండల కన్వీనర్ మైలే శంకర ఇంటివద్ద ఆదివారం సర్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని మండల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అత్యంత కీలకమైన "ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్.ఐ. ఆర్)ప్రక్రియపై మండల స్థాయిలో ప్రజలలో విస్తృత అవగాహన కల్పించి,సర్ ప్రక్రియను వేగవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ ఐ సి నరసింహులు సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు,ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో ప్రతి బూత్ పరిధిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన బాధ్యత బూత్ కమిటీ కన్వీనర్లపై ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ నాగభూషణ నాయుడు,మండల బూత్ కమిటీ, కన్వీనర్లు,యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జ్ లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన మలేరియా అధికారి



**నార్పల అంకుశం న్యూస్ జూన్ 28:** మండల పరిధిలోని బి పప్పురు పీహెచ్సీకి చెందిన బొందలవాడ గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి ఓబులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాలని తెలిపారు. సూపర్వైజర్లు శ్రీధర్ మూర్తి, నూర్ భాషా ,ఎం పి హెచ్ ఎ శివకుమార్, ఎమ్ ఎల్ హెచ్ పి ఓ వరలక్ష్మి ,ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

